AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.06/2021/SP/TS** **Date: 30-01-2021**

# వైద్య సేవలు – ప్రణాళిక (2021–25)

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు,

సాయిరాం!

25-12-2020వ తేదీన శ్రీ సత్యసాయి విద్యావిహార్, హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణలో 2019-20వ సంవత్సరంలో జరిగిన వైద్య సేవల వివరాలను మీ అందరికి తెలియపరచడమైనది. ఈ వైద్య సేవల ద్వారా సుమారుగా 2,47,241 మంది లబ్ధి పొందినారు. షుమారుగా 3.6 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలను అందించడం భగవాన్ బాబావారి అనంత కృపావిశేషమే.

అఖిల భారత అధ్యక్షుల ఆదేశాలమేరకు 2021 నుండి 2025 సంవత్సరం వరకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి వేడుకలలో భాగంగా వైద్య సేవలు ఈ క్రింది విధంగా చేసుకొనవలెను.

## *1. వైద్య ఆరోగ్య శిబిరములు – సూచనలు :*

1) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని వైద్య శిబిరములను నిర్వహించాలి.
2) ఆరోగ్య సంరక్షణ – వ్యాధినివారణపై రోగులకు అవగాహన కల్పించాలి.
3) కోవిడ్–19 దృష్ట్యా ప్రతి వ్యక్తి తప్పనిసరిగా మాస్కులు ధరించుట, దూరాన్ని పాటించుట, శానిటైజర్ / సబ్బుతో చేతులను శుభ్రముగా ఉంచుకొనుట చేయాలి.
4) సంస్థలోని సేవాదళ్ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.
5) రోగుల వివరాలను కంప్యూటరులో రికార్డు చేయవలెను.

## 2. మాతాశిశు సంక్షేమం :

1) ఇప్పటినుంచి రాబోయే 5 సంవత్సరాలలో మాతాశిశు సంక్షేమం కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.
2) పౌష్టిక ఆహార లోపం ఉన్నవారిని గుర్తించి వారికి అవసరమైన ఆహారము / ఔషధములు సమకూర్చవలెను.

## 3. శ్రీ సత్యసాయి రీహాబిలిటేషన్ ప్రోగ్రాం :(SRP ):

1) ప్రతి జిల్లాలోను SRP అమలు అయ్యేటట్లు చూడవలెను.
2) తగిన శిక్షణా తరగతులు నిర్వహించవలెను.
3) గత 10 సంవత్సరాలలో గుండె ఆపరేషన్ చేయించుకొన్నవారిని గుర్తించి వారికి కావలసిన ఆరోగ్య సలహాలు అందించవలెను.
4) గుండెలో వాల్వ్ మార్పిడి అయిన రోగులు విధిగా ప్రతినెల PT/INR చేయించుకొనేవిధంగా చూడవలెను.

## 4. మూగజీవులకు సేవ : (Veterinary Camps):

1) ప్రతి జిల్లాలోను పశువైద్య శిబిరములు తప్పని సరిగా నిర్వహించవలెను.
2) ఎక్కువ మంది పశువైద్య నిపుణులను ఈ సేవలలో వినియోగించుకోవలెను.
3) గ్రామాలలో ఉన్న పశువైద్య సిబ్బంది సేవలను వినియోగించుకోవలెను.

## 5. శ్రీ సత్యసాయి ప్రాణ మిత్ర సేవలు టెలిమెడిసిన్ ద్వారా :

టెలిమెడిసిన్ సేవలు 29-08-2020 తేదీన "శివం" ప్రాంగణంలో ప్రారంభం అయి ఇప్పటివరకు 22 వారములలో 44 క్యాంపులు నిర్వహించగలిగాము. సుమారు 1031 మంది ఈ సేవల ద్వారా లబ్ధి పొందారు. 55 మంది డాక్టర్స్, 40 మందికి పైగా I-T సాయి వాలంటీర్లు, ఇద్దరు రాష్ట్ర కోఆర్డినేటర్స్ ఈ సేవలను అందిస్తున్నారు.

టెలిమెడిసిన్ సేవలు రాష్ట్రంలోని గ్రామాలకు, తండాలకు, గిరిజనులు నివసించే ప్రదేశాలకు ఇంకా చేరవలసియున్నది. ఈ టెలిమెడిసిన్ సేవలను ప్రతి ఒక్కరికి ముఖ్యంగా పేదలకు, గిరిజనులకు, మురికివాడలలో నివసిస్తున్నవారికి, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నవారికి అందేలా జిల్లా అధ్యక్షులు ప్రత్యేకమైన శ్రద్ధ వహించగలరు.

జిల్లా సమన్వయ కర్తలు, సమితి కన్వీనర్లు, సమితి కార్యకర్తలు, మహిళా విభాగ సభ్యులు, యువత అందరూ కలిసి సమన్వయము చేసుకొని ఈ సేవలను జనబాహుళ్యములోనికి తీసుకు వెళ్ళగలిగితే ఇంకా ఎక్కువ మంది లబ్ధి పొందగలరు.

దీనికిగాను మీ జిల్లాల సమావేశాలలో టెలిమెడిసిన్ ఒక ముఖ్య అంశంగా చేర్చి అందరికి అర్థం అయ్యేలా తెలియచేయవలెను. రాష్ట్ర వైద్య కోఆర్డినేటర్ని మీ మీ జిల్లా సమావేశాలకు ఆహ్వానించి వైద్య సేవలగురించి పూర్తి వివరాలు తెలుసుకొని ముందుకు వెళ్ళగలరు.

## *6. చిన్నపిల్లలలో వినికిడి లోపం...:*

మన దేశంలో ప్రప్రథమముగా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఈ ప్రాజెక్టును రంగారెడ్డి జిల్లా వనస్థలిపురం ఏరియా హాస్పిటలులో 2019వ సంవత్సరంలో ప్రారంభం చేయడం జరిగింది. అప్పుడే పుట్టిన పిల్లలలో నూటికి 20 మందికి వినికిడి లోపం ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. దీని నివారణకు వారికి తగిన చికిత్స అందజేయడము జరిగినది.

ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని 2021 సంవత్సరంలో 5 జిల్లాలలో ప్రారంభించడానికి నిర్ణయం జరిగింది. దీనికి సంబంధించి రాష్ట్ర వైద్య కోఆర్డినేటర్ ఆ 5 జిల్లాల అధ్యక్షులతో సంప్రదింపులు జరిపి అన్నివిధాలా చర్యలు తీసుకొనెదరు.

ఈ క్రొత్త పథకానికి అందరు తమవంతుగా రాష్ట్ర మెడికల్ కోఆర్డినేటరుకు సహకరించ వలసినదిగా కోరుచున్నాను.

పైన ఉదహరించిన విషయాలలో ఏమైనా సందేహాలు ఉన్నచో రాష్ట్ర మెడికల్ కోఆర్డినేటరును శ్రీ జి.భాస్కర్ రావు గారిని సంప్రదించవలెను. (9440767542)

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్